శ్రీ మా. హనుమంతరావు

ప్రతినెలా చాలీచాలని జీతాలతో జీవించే మధ్యతరగతి ఉద్యోగులు ఒక నెల జీతం రాకపోతే ఎంతయిబ్బంది పడతారో నేను ఊహించుకుంటూ, పితృవరండాలోకి వచ్చేసరికి "మనసమస్య కింతకన్నా వేరే పరిష్కారమార్గం లేదు—" అంటూ కృష్ణమూర్తి మధ్య గదిలోంచి గబగబా వరండాలోకివచ్చి చెప్పులు తొడుక్కుని నా వుపిరి గమనించకుండా రోడ్డెక్కగానే కొంచెంబాధపడ్డాను. ఆ యింటి యిల్లాలు మధ్యగది గుమ్మందగ్గర నించుని ఏడ్చుమొహంతో భర్తనిచూస్తూ కళ్ళు తుడుచుకుంటూ, నన్నుచూడగానే ఉలిక్కి పడి లోపలికి వెళ్ళింది.

శతమానం జీతాల్లోకి లొంగిపోడం మాకు అంతగా యిష్టంలేదు. ఎందుకంటే ఎక్కడిసమస్యలు వారివి. ఎవరి బాధలు వారివి. యింకోళ్ళకి చెప్పుకోవడంవల్ల తాత్కాలికంగా ఉపశమనం కలగవచ్చుగానీ, దాన్ని అనుభవించేటి తీసుకురావడం చాలాకష్టం. ఇతరులబాధలకి, కష్టాలకి, సానుభూతి వ్యక్తపరచడం చాలా తేలిక. కాని ఆ బాధితునకు అర్థికంగా, భౌతికంగా, మానసికంగా, అందుగాని నిలవడం అందరికీ ఆచరణయోగ్యం కానివి. అందుకనే మ్యూనిక్కి పోస్టల్‌లో అద్దెకుంటున్న దంపతుల కీచులాటలలోని పూర్వాపరాలు తెలిసినా మౌనంగా వూరుకుంటున్నాను. అంతకన్నా వాళ్ళేంచేయాలో పాలుపోవడంలేదు.

కృష్ణమూర్తి అప్పుడప్పుడు అయిదు, పదుచులు. పెద్దపెద్ద ఉద్యోగాల సంపాదనతో మరియు భారీకట్నాలకై చదువుతున్న ఆ యింటివంశోద్ధారకుల పాటిచేసిన నెలకు వంద! జీతాన్ని చాలా సులభంగా తీసుకుని బ్రతకడం అలవాటుచేసుకున్నారు ఆ యింటి వాళ్ళు. వాళ్ళలో ఒకడైన కృష్ణమూర్తి స్వతహా చాలా చురుకైన కుర్రాడు.

ఆ కుర్రాడు బి. ఏ. సెకండియర్ చదువుతున్నప్పుడు ఒక శుభముహూర్తాన దోచుకోబడ్డాడు. డబ్బుపోతే అంతగా బాధపడేవాడు కాదు. కానిపోయింది అతనినమనసు. దోచుకుంది రాధ. బి. ఎస్. సి. ఫస్టియర్ చదివే ముగ్ధ. ఆమె అందానికి దాసోహమైన, ఆమె కోకిలరాగానికి మై మరచి మనసుచేజారాడు. కృష్ణమూర్తి. జీవితాన్ని చాలానిర్లక్ష్యంగా అనుభవించే అతగాడి అర్థిక అంగబలం ఆమెని బాగా ఆకట్టుకుంది. భౌతిక ఆకర్షణలో ప్రారంభమయిన వారి పరిచయం, ప్రేమగామారి వారి మనసుల్ని కలిపివేసింది. ఇద్దరూ మనసుల్ని లుప్చిపుచ్చుకున్నాక, కలిసి తిరగడం ప్రారంభించారు. ఆ అమ్మడు మొదట్లో భయంభయంగా అందంగా అతని కళ్ళలోకి చూస్తూ అంది "యువ్వుడు నాతో ఏడడుగులు నడిచావుకానీ, జీవితాంతం నాతో నడవగలవా? నేను మామకుబడిన దాన్ని. అవాధని . . .మా కులం ఏమిటోతెలిసి"

కృష్ణమూర్తి కళ్ళల్లో పడుతున్న జాత్యాన్ని తోసుకుంటూ నిర్లక్ష్యంగా అన్నాడు.

"రాధా . . . యింకా కులాలు, మతాలు ఏమిటి? నిన్ను నేనుప్రేమిస్తున్నాను. నువ్వు లేనిపోతే బ్రతకలేను. నీకోసం ఏన్నైనా చేస్తాను. నువ్వు నన్ను అందుకోలేకపోతే నీకోసం నేను వెనక్కివచ్చి నిన్నుకిలువుమని ముందుకు వెళ్తాను. నామకుబడిన జాతులులేవు. కులాలు లేవు. అంతా బాస్ . . . కిట్టుకథలు—"

అనాథశరణాలయంలో పుట్టి పెరిగిన రాధ 'నా' అనేవారికి దోచుకోలేనిరాధ, కన్నె కలలలో పరవశించి అలలా ఆతనిని పెనవేసుకు పోయింది.

ఈ సంఘటన తెలిసిన అతగాడి తండ్రిగారు ప్రళయకాలరుద్రుడై "ఇదా నువ్వుచేసే నిర్వాకం? బుద్ధిగా చదువుకోరా అని కాలేజికి పంపిస్తే ప్రేమాయణం సాగిస్తావా? అందులో ఆ కులంతక్కువదాన్ని, ఆనాథని, వయస్సైన విలువ లేనిదాన్ని చూసి! చూసి! ఈ భూప్రపంచంలో యింకెవరూ లేనట్లు ప్రేమిస్తావా? పెండ్లిచేసుకుంటావా?" అంటూ కొడుకుని గర్జించారు.

"ప్రేమించేటప్పుడు నీకులమేమిటి? నీ ఆస్తిపాస్తులవివరా లేమిటని అడిగి నువ్వుప్రేమించలు నాన్నా. ప్రేమ చాలా పవిత్రమైనది. విలువైనది. కులాలతో, డబ్బులో, ప్రేమని తూచలేరు నాన్నా .... అంటూ తండ్రికి ఎదురునిలిచాడు కృష్ణమూర్తి, "అవును నీకుకులాలు, మతాలు అవసరంలేదు. మనిషి కొంచం ఎర్రగా, బుర్రగా, బొద్దుగా వుంటేచాలు, ప్రేమపుట్టుకు ఎస్తుంది. ఒరేయ్ యిటువంటి కాకమ్మకథలు చాలా విన్నామనుకానీ, నీకొక విషయంచెబుతాను బాగా విను. ఈ ప్రపంచంలో పవిత్రమైనది డబ్బు. ప్రేమించవలసినది డబ్బు. అదివుంటే అన్నీ సక్రమంగా జరుగుతాయి. లేకుంటే అన్నీతారుమారే . . . నష్టాలే

తండ్రి దోరణికి ఎదురుగాలిలా అడ్డుపడుతూ తీవ్రంగా అన్నాడు కృష్ణమూర్తి "డబ్బు . . . డబ్బు . . . పాపిష్టిడబ్బు . . . అన్ని అనర్థాలకి హేతువు. దానివల్ల సుఖముండదునాన్న. - మనుష్యులకి ప్రేమించే శక్తి వశించ నంతకాలం కూడా, గుడ్డా, పీడా లేకపోయినా బ్రతకగలరు నాన్నా . . . ఈ విషయం మీరులెలుసుకోవడం మంచిది.

ఆయన వెంటనే కోపంతో కళ్ళుచిట్లించి విసుగ్గా అన్నాడు "నీతో మాట్లాడడానికి వాకుట్రైలేదు. నీకునాన్న . . . నాన్నగారి పరువు, ప్రతిష్టా, ఆస్తి, గౌరవం, కావాలో లేక ఈ అవాధకావాలో నిర్ణయించుకో..నీయిష్టం

కృష్ణమూర్తి తల్లి ఏడుస్తూ కొడుకుని బ్రతిమాల సాగింది. ఆడగ అత్తగారు కుటుంబ మర్యాద గురించి వికరువుపెడుతూ రాధని నిందించ సాగింది.

"రాధని వేనువదులుకోలేనన్నా" అన్నాడు ధృఢనిశ్చయంతో కృష్ణమూర్తి. "అయితే ఆ ముష్టిదాన్నికోసం మమ్మల్ని అందర్ని విడిచి వెళ్ళాల్సిన్నమాట. వెళ్ళరా వెళ్ళు... యికరాకు. నీకిక తల్లీ తండ్రీ, అక్కా, చెల్లెలు, అన్న తమ్ముడు ఏవరూలేరు — వెళ్ళరావెళ్ళు" కంఠగెడ్డ మొహంతో కొడుకుని యింటినుంచి వెళ్ళగొట్టారు. కృష్ణమూర్తి తండ్రిగారు.

వచ్చేఏడ్పుని ఆపుకుంటూ ఆ యింటికి దూరమైన రాధకి దగ్గరైనాడు కృష్ణమూర్తి ఆమెని పెండ్లిచేసుకుని. గుమాస్తా ఉద్యోగంలో ప్రవేశించాడు. ఏన్నేళ్లీతాన్ని యిద్దరూ పొందికగా ఖర్చుపెడుతూ చిలకాగోరువంకల్లా రెండు గదుల అద్దెయింటిలో కాలక్షేపం చేయసాగారు. మొదట్లో కృష్ణమూర్తికి జీవితంలో కొంచం కష్టం కలిగించినా,రాధని అందులో యువ్వసంలో నిలమిల మెరుపుల మెరిసిపోతున్న రాధ అందంముందు అన్నీ మర్చిపోయేవాడు. వాళ్ళజీవితాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా గడిచిపోతున్నాయి. కృష్ణమూర్తికి తనింటికుటుంబసభ్యులు రాధ ప్రభావాన్నుంచి గుర్తుకువచ్చారు. కాని అభిమానం అడ్డుపడగా యింటికి తిరిగివెళ్ళలేక, అనేకబాధలు, కష్టాలు, కావాలని కొనితెచ్చుకున్నవాడిలా అనుభవించసాగాడు. స్వేహితుల సహాయంతో రోజులుగడుస్తున్నా ఏదో తెలియని వెరితనిఅనుభవించసాగాడు. అనాథగా పెరిగిన రాధ తన అత్తమామల కోపం తాలూకు మంటలాంటిదని ఎప్పటికైనా తనని చేరతీస్తారనే ఆశతో కాలంగడుపుతున్నది. కాని అటువంటి సూచనలేవీ కనబడకపోగా, మామగారుషేరుఎత్తగానే భర్త తోకతొక్కిన పాములా బుసకొట్టడం ఆమెను మరింత కృంగతీసింది. తాను జీవితం గురించి ఆర్థికంగా ఆలోచన్నవైనప్పటికి సంతోషకరమైన సంఘటనతో చెదిరిపోవడంతో ఏకాకుచెందింది రాధ.

వాళ్ళిద్దరిలో మొదట్లోవున్న ఆకర్షణ, ఆర్థిక పరిస్థితులు, పెరుగుతున్న కుటుంబం దృష్ట్యా తగ్గిపోసాగింది. మూడోసారికూడా ఆడపిల్ల పుట్టేసరికి వాళ్ళిద్దరిలోని అంతర్యుద్ధం బయటపడింది. ఆమె ఆపరేషన్ చేయించుకుంటూ నంటుంది. అతగాడు వంకో దారకుడి కోసం ఆగాలి అంటాడు. "వున్న వాళ్ళకి కడుపునిండా తిండిపెట్టి ఉద్దరిస్తున్నారు"అంటూ అతని ఆర్థికపరిస్థితిని సవాల్ చేస్తూ మాటాడారింది. రాధ.

"నీలేకిబుది పనిచ్చుకున్నావుకాదు. ఆడుక్కుతినేగుణం ఎక్కడికి పోతుంది? ఎప్పుడు చూసినాదరిద్రుల్లా . . . ఆకలి . . . ఆకలి . . తిండి . . తిండి అంటూ గోల—" అంటూ అసహనంగా ఆమెని ఎత్తిపోడం ప్రారంభించాడు కృష్ణమూర్తి.

చిన్నప్పుడు ఏకొరువిందా లేకుండా బ్రతికాడు. తండ్రి నీడవదిలిన తరువాత ఒకటి రెండు సంవత్సరాలు రాధ సౌందర్యం రాధనలో ప్రవహించాక మర్చిపోయాడు. ఘనస్థగరు ఆడపిల్లల తండ్రి కావడం, ఉద్యోగంలో ప్రమోషన్ రాకపోవడం, పెరుగుతున్న ధరలకి తగ్గట్టు జీతాలు పెరగకపోవడం, పై ఆదాయ మేమీరాని ఉద్యోగం కావడం అతడ్ని రోజు రోజుకి ఉన్మత్తుడి చేస్తున్నది. అర్థిక యిబ్బందులవల్ల, పెరుగుతున్న పిల్లలవల్ల ఆరోగ్యం దెబ్బతినగా దినదినానికి తరిగిపోతున్న రాధ సౌందర్యం, అతడ్ని ఆకర్షించలేకపోతున్నది. యిప్పుడతను అయినదానికి కానిదానికి భార్యని నిందిస్తున్నాడు. ఖరీదైన నడుమ్మలు, కారులు, బంగళాలు, విలువైన వగలు, పాపిమూన్ ట్రిప్పులతో నిండిన అందమైన కలలు విరిగిపోగా వికలమనస్కురాలయింది రాధ. తానునిధివంచితురాలని నిందించుకుంటూవున్న రాధతో సంతృప్తిపడక, ఏదోతెలివిదుగ్గతో భర్తకి ఎదురుతిరుగుతున్నది.

ఈ కరువురోజుల్లో తరుచు పనిమీద చేయడం వల్ల పస్సన్న వెలసరి ఆదాయం కూడా ఆగిపోగా అర్థిక సమస్యలతో మరింత సతమతమై పోతున్నారు ఆ దంపతులు.

"ఏమిటండీ . . . ఆ . . . ఆలోచనలు . . ఒకమూల కొంపలు మునిగిపోతూంటే అవి మీ శ్రీమతి సాధిస్తూ పిలిచేసరికి అప్పటి వరకు రోడ్డువంక చూస్తున్న నేను ఉలిక్కి పడ్డాను.

"ఏన్నారా? అబ్బాయి ఏమవి వెళ్ళాడో అంది మామూలుదోరణిలో.

"ఏనలేదు . . . నేను ఏదో ఆలోచిస్తూ వరండాలోకివచ్చాను. నన్నుచూసి చూడనట్లు వెళ్ళాడు— అంటూ సాలోచనగా ఆగాను.

"రాధ యిందాకటివుంచి ఏడుస్తూనే వుంది. "మన సమస్యలిక పరిష్కారంకావు. ఎలకలమిందు:తెస్తాను. అందరంతిందాం. మన సమస్య కింతకన్నా వేరేపరిష్కార మార్గంలేదు అంటూ కృష్ణమూర్తి వెళ్ళాడుట . . . అంటూదీర్ఘ లు తీసింది. నేను ఉలిక్కిపడ్డాను. మా శ్రీమతి చెప్పుకుపోతున్నది.

"ఇంకా సమ్మెలోనే వున్నాడుగా. జీతాలు లేవు. ఏమిటో ఈ మనుష్యులు. ఎంతమంది బాధలు పడటంలేదు. పర్దుకుపోవాలిగాని, మొండిపట్టుదలతో సమస్యలు తీరుతాయా! అమ్మాయికున్న ఒక్కగానొక్క వోంటిపేట గొలుసుని తాకట్టుపెడ్డా నన్నాడుట. ఆ అమ్మాయి పుట్టినరోజు ఎల్లుండిట. క్రొత్త తరహా కొనకపోగా, తానుచిన్నప్పుడు స్కాలర్‌షిప్‌ల డబ్బుతో సంపాదించుకున్న ఒక్కగా నొక్క వోంటిపేట గొలుసుని తాకట్టుపెట్టడానికి తిరస్కరించిందిట అంటే అతగాడురెచ్చిపోయి చచ్చిపోతేగానీ మన సమస్యలు తీరవని వెళ్ళాడుట

"అంతమాత్రానికే ఆ అబ్బాయి అలా అని వుండడు అంటూ కృష్ణమూర్తి వెనకేసుకుని వచ్చాను.

"అయినా నేను తెలిక అడుగుతాను. పెండ్లాన్ని, పిల్లల్ని పోషించ లేనివాడు అసలు పెండ్లి ఎందుకుచేసుకోవాలి అంటూ ఎదురు ప్రశ్న వేసింది మా శ్రీమతి. నేను చురుగ్గా అన్నాను.

"పోషించలేడని తెలిసి మెళ్లో తాళి ఎందుకు కట్టించుకోవాలి

"ఏదో ఉద్ధరిస్తాడని . . . భర్తని, బరువు భారంమోస్తాడని—

"అయితే భార్యకి కుటుంబబాధ్యత లేదా?

"వుంది. కాని బాధ్యతని క్రమంగా నిర్వర్తించడానికి వీలుంలేదు. ఆరు నెలలు బాలింత, ఆరునెలలుచూలింతగా గతనాలుగుసంవత్సరాలు గడిచింది. ఆ అమ్మాయికి మాత్రం ఉద్యోగం చేయాలనిలేదూ. . . దాని యిష్టంకన్నా . . .

"కష్టం అనుకుంటే ఎలా? నాదోణిలో మా శ్రీమతి అడ్డుపడుతూ "అసలు విషయం మరిచిపోనిటి ఈ రేడియో రూపకం! వెళ్ళండి . . . త్వరగావెళ్ళి కృష్ణమూర్తి ఎక్కడ వున్నాడో చూడండి . . . పాపంరాధ, పిల్లలు, కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు అంటూ హెచ్చరించింది.

నేను బట్టలు మార్చుకుని రాధకి కొంచం ధైర్యంచెప్పి బజారుకి బయలుదేరాను. దార్లో కృష్ణమూర్తిని వాకబుచేస్తూ ఆలోచిస్తూన్నాను. మా యింట్లో గత రెండుసంవత్సరాలు అద్దెకుంటున్న కృష్ణమూర్తి రెండు నెల్ల

లజారో స్పలాంజనీ

5 వ పేజీ తరువాయి

కొండల్లో, కీచురాళ్ళకూతల్లో, కన్నుపొడుచుకున్నా వీనూకనుపించని మారుమూల శిరిలల్లో భయంకరవాతావరణంలో వుండే గబ్బిలాలు రాడార్,సోనార్ వంటి ఆధునికసాధనాలకు ప్రాతిపదిక అయ్యాయంటే ఆశ్చర్య వేస్తుంది. గబ్బిలంసంచరించడానికి గాఢాంధకారమైనా, పట్టపగలైనా ఒకేలాగేఉన్నట్లు స్పలాంజనీ, గమనించాడు. పరిశీలనకొనసాగిస్తూ ప్రయోగాలు మొదలుపెట్టాడు.

పానియా గంటస్తంభంద్గర కొన్ని గబ్బిలాలు కట్టుకున్నాడు అత్రం. వాటికళ్ళకు కట్టుదిట్టంగా గుడ్డలుకట్టేసి జాగ్రత్తగా దూరంగావదిలాడు. అవిసమాళాగంటుస్థంభాన్ని చేటం గమనించాడు. అయితే స్పలాంజనీకి లృష్టి లేదు. ఇనిపిక్కడతిరిగాయోమీతిన్నాయో మిగిలిన గబ్బిలాలలాకాక ఈ గుడ్డిగబ్బిలాలకు తిండివిషయంలో ఏమిజబ్బుదిరకలిగిందోకూడా మనుకున్నాడు. వాటిని పట్టుకొని ఒకనాటి పొద్దున పొట్టగిట్టి నాశాడు. ఆరాత్రేప్రత్యేకంగా కళ్ళతోచూస్తూ తిరిగే ఇతరగబ్బిలాలుతిన్న కీటకాలే వీటికడుపులోకూడా ఉండటంచూసి స్పలాంజనీ ఆశ్చర్యపడ్డాడు. ఇనిఅన్నికకిసి ఒకే రకం కీటకాల్ని ఎట్లా ఎంచుకొనితినగలిగాయో అతనికి అర్థంకాలేదు.

అకీటకాలు ఒకచోటనిలకడగా దొరికేరకం కాదు అవి ఎగురుతూపోతూవుంటే తరిమి పేటాడవలసినవే కళ్ళుకుగంతలు కట్టినాగబ్బిలాలు వాటిని ఎట్లాఎట్టుకొగలిగాయో స్పలాంజనీకి అర్థంకాలేదు.

ఈ కీటకాలు ఒకచోటనిలకడగా దొరికేరకం కాదు అవి ఎగురుతూపోతూవుంటే తరిమి పేటాడవలసినవే కళ్ళుకుగంతలు కట్టినాగబ్బిలాలు వాటిని ఎట్లాఎట్టుకొగలిగాయో స్పలాంజనీకి అర్థంకాలేదు.

పానియా గంటస్తంభంద్గర కొన్ని గబ్బిలాలు కట్టుకున్నాడు అత్రం. వాటికళ్ళకు కట్టుదిట్టంగా గుడ్డలుకట్టేసి జాగ్రత్తగా దూరంగావదిలాడు. అవిసమాళాగంటుస్థంభాన్ని చేటం గమనించాడు. అయితే స్పలాంజనీకి లృష్టి లేదు. ఇనిపిక్కడతిరిగాయోమీతిన్నాయో మిగిలిన గబ్బిలాలలాకాక ఈ గుడ్డిగబ్బిలాలకు తిండివిషయంలో ఏమిజబ్బుదిరకలిగిందోకూడా మనుకున్నాడు. వాటిని పట్టుకొని ఒకనాటి పొద్దున పొట్టగిట్టి నాశాడు. ఆరాత్రేప్రత్యేకంగా కళ్ళతోచూస్తూ తిరిగే ఇతరగబ్బిలాలుతిన్న కీటకాలే వీటికడుపులోకూడా ఉండటంచూసి స్పలాంజనీ ఆశ్చర్యపడ్డాడు. ఇనిఅన్నికకిసి ఒకే రకం కీటకాల్ని ఎట్లా ఎంచుకొనితినగలిగాయో అతనికి అర్థంకాలేదు.

గబ్బిలంలో ప్రకృతి సిద్ధంగాఉండే ఈ ఏర్పాటుపరిశీలించి విజ్ఞానులు మానవప్రయోజనాలకొసం ఈ జ్ఞానాన్ని ఉపయోగించారు. ముఖ్యంగా రెండోప్రపంచ యుద్ధం జరిగే రోజుల్లో నవ్ రాబర్ట్‌వాట్సన్, వాట్‌వంటి శాస్త్రవేత్తలు రాడార్ రూపొందించారు. దానికి నామకరణం చేసిన తీరునిబట్టి దాని ఉపయోగాలు గ్రహించవచ్చు. రేడియోతరంగాలు ఉపయోగించుకొని దూరంగా వున్న వస్తువుల్ని రాడార్‌గుర్తిస్తుంది. అది. ఎంత దూరంలోవున్నాయో ఎక్కడ ఉన్నాయోకూడా తెలియచేస్తుంది. దండెత్తి వచ్చేశత్రువు విమానాలరాకను ముందేతెలియచేసే రాడార్ హెచ్చరిస్తుంది. నడిసముద్రంలో ప్రయాణించే ఓడకు మెరకప్రళ్ళువెక్కడవున్నదీనీటి ఉపరితలాన్ని తాకుతూ కనిపించకుండా, ఉండే కొండలో గుట్టలూ ఎక్కడ వున్నది తిమింగలాలవంటి భీకరజంతువులు ఎంతదూరంలో ఉన్నదీ కూడా రాడార్ తెలియ చేస్తుంది. వర్షంలో తుపాన్‌లో దట్టమైన పొగమంచులో చిక్కుకొని దారితెన్నూ తెలియకుండా ఉన్న నావికుల్ని రక్షించడానికిరాడార్ ఎంతో ఉపయోగిస్తుంది. ఆదేవిధంగా, సముద్ర గర్భంలో పరిశోధనకు సోనార్ ఉపయోగిస్తుంది. శత్రు జలాంతర్గాములనుకనికి తక్షణం చూపెడుతుంది. గబ్బిలంమీద స్పలాంజనీ చేసిన అమూల్య ప్రయోగాల ఫలితంగా ఈ ఆధునిక యంత్రాంగం తయారైందని మనం మరచిపోకూడదు.

1799లో స్పలాంజనీ గతించాడు. అయితే ఆయన సమకాలిక ఫ్రెంచి జీవశాస్త్రవేత్త థార్నెస్ బోనే అన్నట్టు అన్ని వైజ్ఞానిక సంస్థలుకలిసి అర్థశతాబ్దంలో చేయులేనంత పని తానొక్కడే చేసిన అద్వితీయ జీవశాస్త్రజ్ఞుడు లజారో స్పలాంజనీ.

స్వీకారం

హైకోర్టు ఆఫ్ ది ఫ్రీడం మూవ్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (ఆంగ్లం)

పుటలు 234, వెల రు2—50,రచన డాక్టర్ నరోజినిరెడ్డి, ప్రచురణ: మినిస్ట్రీ ఆఫ్ కల్చరల్ ఎఫైర్స్ గవర్నమెంట్‌ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్,

మొక్కల పెంపకము

పుటలు: 124, వెల: 2—50,రచయిత: యలమంచిలి వెంకటప్పయ్య, ప్రచురణ: నరసయ్య ట్రస్టు మొగల్రాజపురం విజయవాడ—10. ప్రతులకు: వికాలాంధ్రపుల్లి పింగ్‌హౌస్, ఏలూరురోడ్,విజయవాడ—2.

గృహస్థితి

గ్రహస్థితి : శని, వృషభంలో, కేతువు—మిథునంలో, కుజ రాహువులు— ధనస్సులో, గురువు— మకరంలో, రవి శుక్రులు— కుంభంలో, బుధుడు—మీనంలో,చంద్రుడు—వృశ్చిక భూమిపై మకరరాశులో.

ఈ వారము వేరుశనగ పప్పుబావె ధరణి హెచ్చుగా వుంటవి.

మేషం

అశ్విని భరణి కృత్తిక 1పా.

ఈ వారము రవి శుక్ర కేతువులు అనుకూలరు. మీకు ఈ వారం కొంచెం వ్యయ ప్రయాసలను తట్టుకోవలసి వుంటుంది. సూటిపోటి మాటలను పట్టించు కోవద్దు. దైవం మీద భారం వేసి మీ ప్రయత్నాలు సాగించుకుంటూ పోండి. సమయానికి మాట సహాయం ధన సహాయం కూడా లభిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో శ్రమకు తగ్గ ప్రయోజనం పొందగలరు. కుటుంబ విషయాల్లో సామాన్య ఇబ్బందులు మాత్రం తప్పవు.ఖర్చు కూడా బాగా పెరుగుతుంది. తగాదాలకు పోరాలకు దూరంగా వుంటం మంచిది. వచ్చే ఆదాయం ఖర్చుకు సరిపోతుంది. ప్రయాణాల్లో శ్రమ బాగా వుంటుంది. స్పెక్యులేషన్ సామాన్యం.

వృషభం

కృత్తిక 2,3,4పా.రోహిణి మృగశిర 1,2పా.

ఈ వారము గురు రవి బుధులు అనుకూలరు. మీరు చేసే ప్రయత్నాలు తప్పక ఫలీకృతమవుతవి. ప్రయాణాలు కూడా భద్రతాయుతమవుతవి. సమయానికి మంచి స్నేహం సహాయం చేకూరుతుంది. ఇంతకు ముందుకన్నా వృత్తి వ్యాపారాల్లో సీ మితం బాగా చిక్కుతుంది. పోటీ కనిపిస్తున్నా జయం మీదనే మొగ్గుతుంది. ఏదో విధమైన డబ్బు సమయానికి చేతి కందుతూ అవసరములు గడచి పోతూ వుంటవి. ఆరోగ్యం మాత్రం జాగ్రత్తగా చూసుకోవాలి. మాట దతోందరలు కూడదు. తగాదాలకు దూర్పగా వుండండి. ప్రయాణాల్లో సుఖం తక్కువ, స్పెకులేషన్ సామాన్యం.

మిథునం

ఈ వారము బుధ శుక్రులు అనుకూలురు. మీరు కొంచెం శ్రమకు తట్టుకొని ఫలితం పొందుకొనవలసి వుంటుంది. అయితే నిదానంగా ఫలిస్తుంది. మనోనిగ్రహంతో వుంటే ఏదో విధంగాఅన్నిటిని సర్దుబాటు చేసుకుంటూ ముందుకు నడవ గలరు. వృత్తి మార్గాలలో తీవ్రమగు పోటీ కనిపిస్తున్నా మీ పరిస్థితికి ఎట్టి భంగంవాటిల్లదు.మీ కార్యక్రమాలు యధా ప్రకారంగా సాగిపోతూ వుంటవి. స్నేహ సంబంధాలలో కలతలు రాకుండా చూచుకొనవలె. ఆవేశాలకు లోను కావద్దు. మాటల నేర్పుతో పనులు సాధించుకొనాలి. ఆరోగ్యభంగమయ్యే దురలవాట్లు కొంచెం తగ్గించుకొనండి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఒర్పుపట్టండి. స్పెక్యులేషనీసామాన్యం.

కర్కాటకం

(పునర్వసు 4పా. పుష్యమి, ఆశ్లేష)

ఈ వారము గురు శుక్ర కుజ శని రాహువులు అనుకూలురు. మీ గ్రహస్థితి చాలా మేలుగా వుంది. సంకల్పించిన పనులన్నీ సక్రమంగా నిర్విఘ్నంగా నెరవేరుతవి. అన్నివిధాలా సహకరించి సాయపడు స్నేహితులు లభిస్తారు. మాట విలువ మర్యాదమన్నలు పొగుంటవి. ధనలాభం కూడా కనుపడదు. రాజకీయ కళా సాహిత్యరంగాల్లో మీ కృషి కితగిన ప్రోత్సాహ ప్రయోజనాలనమకూరుతవి. వ్యాపార ఉద్యోగ రంగాల్లో శ్రమకు తగ్గ ప్రయోజనం పొందగలరు. కుటుంబ విషయాల్లో సామాన్య ఇబ్బందులు మాత్రం తప్పవు.ఖర్చు కూడా బాగా పెరుగుతుంది. తగాదాలకు దూరంగా వుంటం మంచిది. వచ్చే ఆదాయం ఖర్చుకు సరిపోతుంది. ప్రయాణాల్లో శ్రమ బాగా వుంటుంది. స్పెక్యులేషన్ సామాన్యం.

సింహం

(మఘ పుబ్బ ఉత్తర 1పా.)

ఈ వారము బుధ శని కేతువులు అనుకూలురు. ఏది సంకల్పించినా వ్యక్తిపై నే ఆధారపడవలసి వస్తుంది. ఎదుటివారిసహాయపై ఆధారపడి మధ్యలో ఇరుకున పడే ప్రయాణాలను పనులను తలపెట్టకండి. ధనాదాయ మార్గాలలో మీ అంచనాలు బాగానే వుంటవి. ఇతరుల ఇబ్బందులు ఏవీ వుండవు. ఏదో విధమైన డబ్బు సమయంలో చేతి కందుతూ అవసరములు గడచి పోతూ వుంటవి. ఉద్యోగస్థానాల్లో మార్పులు రాతగుకాలం. ఆరోగ్యాలు జాగ్రత్తగా చూచుకొనాలి. మాట దతోందరలు కూడదు. తగాదాలకు దూర్పగా వుండండి. ప్రయాణాల్లో సుఖం తక్కువ, స్పెకులేషన్ సామాన్యం.

కన్య

(ఉత్తర 2,3 4 పా. హస్త చిత్త 1,2పా.)

ఈ వారము గురురవులు అనుకూలురు. క్రమంగా మీ పరిస్థితులలోఅనుకూల పరిణామం కనిపిస్తుంది. వృత్తులలో ఆలోచనలకు తగిన అవకాశాలు శ్రమకు తగ్గ ప్రయోజనం లభిస్తుంది. ఉద్యోగంలో అధికార వర్గం ప్రాపకంవల్ల మంచి పేరు కల్గుతుంది. వ్యాపారాల్లో క్రమాభివృద్ధి సాధించగలరు.కుటుంబంలో శాంతి సుఖాలుంటవి. ఎదురు చూస్తున్న ఆదాయం సమయానికి చేతి కంది అవసరములు గడుస్తవి. సంఘంలో పేరుప్రఖ్యాతి బాగానే వుంటుంది. ఆదుకునే బంధు మిత్రులు ఎదురై సహాయాలుచేస్తారు. రాజకీయరంగాల్లో పాల్గొంటారు, గౌరవాలు లభిస్తవి. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

తుల

(చిత్త 3,4పా. స్వాతి విశాఖ 1,2 3పా.

ఈ వారము బుధ, శుక్ర, కుజ,రాహువులు అనుకూలురు. మీ కుటుంబంలో ఆరోగ్య ఆర్థిక పరిస్థితులు కొంచెం మెరుగ్గానే వుంటవి. కాని అయినవారుకూడా విరోధుల వలె వ్యవహరిస్తూవుంటారు. కానిక్షణక్షణిష్టలేవీ వుండవు. రాజకీయవ్యవహార రంగాల్లో మీరు కొంత వరకు అగ్రి వుంటం చాలా మంచిది. ఉద్యోగవ్యాపారాల్లో లాభాలు బాగానేవుంటవి. ప్రయాణాలు లాభిస్తవి. మాటల నేర్పుతో, కొంత సహనంతో మీ పనులు మీరు సాధించుకొనగలరు, కొంచెం శ్రమ పడదగ్గ కాలం. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

వృశ్చికం

(విశాఖ 4పా. అనూరాధ జ్యేష్ట)

ఈ వారము శుక్రుడు మాత్రం అనుకూలం. వారం మధ్య నుండి విశ్రాంతి కొంత ఆవరోధం కలుగుతుంది. బాధ్యతలు బాగా పెరుగుతవి. ప్రతి పనికీ ముందు ఆటంకాలు సహజంగా వస్తూ వుంటవి. ఆడిగేవారికి చెప్పేవారు లోకువంఅన్నట్లుగాఉంటుంది. ఇతరుల కివ్వవలసిన స్థికం గురించి పత్రిడులుంటవి. మనోనిగ్రహంతో ఏదో విధంగా అన్నింటిని సర్దుబాటు చేసుకుంటూ ముందుకు పోగలరు. వ్యవహార, రాజకీయపరంగాల్లో అనుకూలతలు చాలా తక్కువగా వుంటవి. వా పార ఉద్యోగులకు ఆదాయాలు బాగావున్నాఖర్చుపుట్టుకొనలేని స్థితి వుంటుంది. మధ్య మధ్య కొంత చికాకు, ఆశాంతివుంటుంది. శ్రమతో కూడిన ప్రయాణాలున్నా ఎక్కువగా లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు..

ధనుస్సు

(మూల, పూర్వాషాడ, ఉత్తరషాడ 1 పా.)

ఈ వారము గురు రవి బుధ శుక్ర శనులు అనుకూలురు. గ్రహస్థితి బాగుంది. మీ మాటకు సంఘంలో మంచి గౌరవాభిమానాలు లభిస్తవి. బాహ్యవిషయంలో ఉత్సాహంతో పరిశ్రమచేయగలరు. రాజకీయ వ్యవహార విషయాలు అనుకూలంగానే వుంటవి. క్రొత్త వ్యాపారాలు ప్రారంభించే కాలం.చేయు ప్రయత్నాలు బాగా కొనసాగ గలవు ఉత్తర దిక్కు నుండి సంతోష వార్తలు వింటారు. కుటుంబంలో శుభకార్య ప్రసక్తులుంటాయి. ప్రయాణాలు లాభిస్తవి. ఆదాయం మంచి అభివృద్ధిలో వుంటుంది. గొప్పవారిని కలుసుకునే అవకాశాలేర్పడుతవి. ఆశవదలుకునే సమయంలో మంచి మార్పులు కల్గుతవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

మకరం

(ఉత్తరాషాడ 2,3,4పా. శ్రవణంధనిష్ట 1,2పా.

ఈవారముశుక్ర,కేతువులు అనుకూలురు. మీలాంటి వ్రతివిషయాన్ని నిదానంగా యోచించి నిశ్చయానికి రావాల్సి వుంటుంది. మీ తోందరపాటు ఒక్కొక్కప్పుడు చిక్కులకు దారి తీయవచ్చు. స్నేహ సందర్భాలలో కలతలు రాకుండా కలిసి మెలిసి పోతూ వుండాలి. అవసరాలకు లోను కాకుండా పనులు సాధించుకొనాలి. ఆరోగ్య భంగపడుతుందేమోఅనవాట్లు కొంచెం తగ్గించుకొనండి. అల్పులతో సంబంధాలు పెటుకొనకండి. వృత్తి ఉద్యోగాల్లో పడిదుడుకులను తట్టుకుని నిలబడగలరు. వారాంతానికి పరిస్థితులు అనుకూలించి అన్ని విధాలా వ్యవస్థిత చిక్కుతుంది. కావలసినప్పుడు కంవిధాలా వ్యవస్థిత చిక్కుతుంది. కావలసినప్పుడు కంచేతి కంది తొందరలు తీరుతవి. ప్రయాణాలు ఎక్కువగా లాభించవు. స్పెక్యులేషనీ లాభించదు.

కుంభం

ధనిష్ట, 3,4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1,2,3పా.

ఈ వారము బుధ